

ప్రశాంతంగా సీవోఈ ప్రవేశపరీక్ష

ఆసిఫాబాద్ రూరల్, ఫిబ్రవరి 18: గిరిజనగురుకులాల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సీవోఈ గురుకులంలో ఇంటర్ మొదటిసంవత్సరంలో ప్రవేశాలకు నిర్వహించిన పరీక్షఆదివారం జిల్లాకేంద్రంలో ప్రశాంతంగా ముగిసింది. జిల్లా కేంద్రంలో మొత్తం మూడుపరీక్షకేంద్రాలు ఏర్పాటుచేశారు. గిరిజనబాలుర పాఠశాలలో 447మందికి 440మంది, బాలికల గురుకులంలో 216కి206, గిరిజన డిగ్రీ కళాశాలలో 188కి 181మందివిద్యార్థులు హాజరైనట్లు సీఎస్‌లుతెలిపారు. పరీక్ష నిర్వహణ తీరును ఉమ్మడిఆదిలాబాద్ గిరిజన గురుకులాల సమన్వయాధికారి సందర్శించారు.

కాలుష్య కాసారంగా పెద్ద వాగు

- ఎస్పీఎం వ్యర్థాలతో కలుషితమవుతున్న పెద్దవాగు జలాలు
- పట్టించుకోని పొల్యూషన్ బోర్డు
- నీటిని వ్యవసాయానికి వినియోగిస్తున్న రైతులు


మసాల ఒర్రె వద్ద ప్రవహిస్తున్న ఎస్పీఎం వ్యర్థ జలాలు

కాగజ్‌నగర్ టౌన్, ఫిబ్రవరి 18: సిర్పూరు పేపరు మిల్లు (ఎస్పీఎం) కాలుష్యంతో ప్రమాదం ఏర్పడుతోంది. ఫ్యాక్టరీ నుంచి వెలువడే విషరసాయన జలాలు నురగలు కక్కు తూ పెద్దవాగులో కలిసి నీటిని కలుషితం చేస్తున్నాయి. కాగితపు తయారీలో కీలకమైన గుజ్జు శుద్ధి చేసే క్రమంలో 200రకాలకుపైగా రసాయనాలను వాడుతారు. పల్ప్ (గుజ్జు) శుద్ధి చేసిన తర్వాత విడుదలయ్యే వ్యర్థ జలాల్లో ఇంకా రసాయన అవశేషాలు మిగిలి ఉండటం వల్ల నీరంతా కాలుష్య కాసారంగా మారుతోంది. నురగలు కక్కుతు ప్రవహించే నీటిని కాగజ్‌నగర్ పరిసరాల్లో చాలా మంది రైతులు వరిసాగుకు వినియోగిస్తున్నారు. ఈ విధంగా పండించిన ఆహార ఉత్పత్తులను వినియోగించిన వారికి ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

● మండలవాసులకు తప్పని రోగాలు..

కాగజ్‌నగర్ పట్టణంతో పాటు కాగజ్‌నగర్, దహెగాం, పెంచికల్‌పేట, బెజ్జూరు మండలాల గుండా ఈ వ్యర్థ జలాల ప్రవాహం వెళుతుంది. ఈ నీరు ప్రవహించిన పంట భూములన్నీ తెల్లబారిపోయి దిగుబడి కూడా తగ్గుతున్నట్టు తెలుస్తోంది. చాలా గ్రామాలకు చెందిన ప్రజలు ప్రభావితం అవుతున్నట్టు ఆరోపణలున్నాయి. కొంత కాలంగా ఫ్యాక్టరీ నుంచి విడుదలయ్యే జలాలతో పెద్దవాగు నీరు దుర్వాసన వస్తోందని రైతులు చెబుతున్నారు. కాగితం తయారీలో వాడే రసాయనాల వల్ల రోగ నిరోధక శక్తి తగ్గి పోవటం, గుండె, ఊపిరితిత్తుల, కంటి సంబంధిత వ్యాధులు, శ్వాసన నాళ సంబంధిత వ్యాధులు, దగ్గు, దమ్ము వంటి అనారోగ్యకరమైన దుష్ప్రభావాలు తలెత్తుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వ్యర్థజలాల శాంపిల్స్‌ను సేకరించి పరీక్షించాల్సిన కాలుష్యనియంత్రణ మండలి అధికారులు ఈ వైపు కన్నెత్తి చూడరు. ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఫిర్యాదులు అందితే తప్పా అధికారులు వచ్చే పరిస్థితి లేదని ఆయా మండలాల ప్రజలు పేర్కొంటున్నారు. ఎస్పీఎం పరివాహక ప్రాంతాల్లోని కాలనీలు, గ్రామాల్లో ఈ వ్యర్థ జలాలతో తీవ్ర దుర్గంధం వ్యాపిస్తోంది. దీంతో ప్రజలు ఈ వాసన భరించలేక నానా ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై ఫ్యాక్టరీ యాజమాన్యానికి ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా కూడా పట్టించుకోవటం లేదంటున్నారు. పైగా పల్ప్ శుద్ధి తర్వాత విడుదలైన వ్యర్థ జలాలలో ఎలాంటి హానికారక రసాయాలు లేవని ఫ్యాక్టరీ ప్రతినిధులు పేర్కొంటున్నారు కానీ వాస్తవ పరిస్థితులు ఇందుకు భిన్నంగా ఉన్నాయి.

దుమ్ము లేస్తోంది!

- పడకేసిన అభివృద్ధి పనులు
- అధ్వానంగా కాగజ్‌నగర్-సిర్పూరు(టి) ప్రధాన రోడ్డు


కోసిని వద్ద లారీలతో లేస్తున్న దుమ్ములో వెళ్తున్న వాహనదారులు

కాగజ్‌నగర్, ఫిబ్రవరి 18: కాగజ్‌నగర్-సిర్పూరు(టి) ప్రధాన రోడ్డు అధ్వాన్నంగా తయారైంది. రూ.20కోట్లనిధులతో నూతనంగా బీటీరోడ్డు నిర్మించేందుకు గత ఎన్నికల ముందు అధికారులు ఆఘమేఘాల మీద పనులను ప్రారంభించారు. గుంతలు తేలిన ప్రాంతాల్లో మరమ్మతులు చేపట్టారు. పాత రోడ్డును తొలగించి కంకర, ఇసుక వేసి తొలిదశ పనులు చేపట్టారు. రోలర్‌తో పలు మార్లు తొక్కించారు. నిధులు విడుదల జాప్యం అవుతుండటంతో పనులను నిలిపివేశారు. దీంతో ఈమార్గం గుండా వెళ్లే వాహనాలతో దుమ్ము లేస్తోంది. లారీ, బస్సు లాంటివి వెళితే ఎదుటి వాహనం కనపడనంత దుమ్ము లేస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఆటోలు, బైక్‌లపై వెళ్లేవారు దుమ్ముతో నిండిపోతున్నారు. ఏ ఒక్క అధికారి కానీ, నాయకులు కానీ పట్టించుకున్న దాఖలాలు లేవని వాహన దారులు పేర్కొంటున్నారు. వ్యాపారపరంగా మహారాష్ట్రకు వెళ్లే వాహనాలన్నీ ఈ రోడ్డుపై నుంచే వెళ్తుంటాయి. కాగజ్‌నగర్ నుంచి సిర్పూర్, కౌటాల, చింతలమానేపల్లి మండలాల్లో ప్రభుత్వఉద్యోగాలు చేసే వారు ఉదయం బైక్‌లపై విధులకు వెళ్లుతుంటారు. ఇకనైనా అధికారులు స్పందించి రోడ్డు పనులను వెంటనే పూర్తిచేయాలని ప్రజలు డిమాండు చేస్తున్నారు.


లారీ వెళుతున్నప్పుడు లేస్తున్న దుమ్ము

త్వరలోనే పనులను ప్రారంభిస్తాం..
-లక్ష్మీనారాయణ, డీఈఈ, కాగజ్‌నగర్

సిర్పూరు(టి)-కాగజ్‌నగర్ రోడ్డు వేసేందుకు పనులు ప్రారంభించాం. ఇప్పటివరకు చేపట్టిన వాటికి నిధులు విడుదల కాకపోవటంతో సంబంధిత కాంట్రాక్టర్ పనులను ఆపేశారు. త్వరలోనే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటాం.

బాల్య వివాహాన్ని అడ్డుకున్న అధికారులు

చింతలమానేపల్లి, ఫిబ్రవరి 18: మండల పరిధిలోని హేటిగూడలో సోమవారం జరగాల్సిన బాల్య వివాహాన్ని ఆదివారం అధికారులు అడ్డుకున్నారు. బాల్యవివాహం జరుగుతున్నట్లు సమాచారం అందుకున్న లీగల్‌ప్రొబేషనరీ ఆఫీసర్ శ్రీనివాస్, చైల్డ్ హెల్ప్‌లైన్ కో ఆర్డినేటర్ బాలప్రవీణ్, కౌన్సిలర్ రవళి వెంటనే అక్కడికి చేరుకుని అమ్మాయి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించి పెళ్లిని నిలిపివేయించారు. బాలికను సఖికేంద్రానికి తరలించారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ కాంత, కార్యదర్శి విఘ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు బట్టల పంపిణీ

కాగజ్‌నగర్, ఫిబ్రవరి 18: మండలంలోని దరిగాం అటవీ ప్రాంతంలో నివసిస్తున్న గిరిజనులకు ఆదివారం శ్రీమిత్ర సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు సుంకరితిరుపతి బట్టలుపంపిణీ చేశారు. కార్యక్రమంలో సమితి సభ్యులు పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో గడ్డివాము దగ్ధం


దగ్ధమైన గడ్డి వాము

కాగజ్‌నగర్, ఫిబ్రవరి 18: నందిగూడలో నివాసం ఉంటున్న రమేష్ ఇంటి ఆవరణలో ఉన్న గడ్డివాము ఆదివారం విద్యుదాఘాతంతో దగ్ధమైంది. రమేష్ కుటుంబ సభ్యులు స్పందించి ట్రాన్స్‌కో అధికారులకు సమాచారం అందించటంతో విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. అనంతరం కాలనీవాసులు నీటితో మంటలను ఆర్పేశారు. గడ్డివాము పూర్తిగా అగ్నికి ఆహుతైంది. పరిహారం చెల్లించాలని రెవెన్యూ అధికారులను బాధితుడు కోరాడు.

'పది' విద్యార్థులకు టాలెంట్ టెస్ట్


ఆసిఫాబాద్‌లో పరీక్ష రాస్తున్న విద్యార్థులు

ఆసిఫాబాద్/ పెంచికలపేట/ బెజ్జూరు, ఫిబ్రవరి 18: జిల్లాకేంద్రంలో, పెంచికలపేట, బెజ్జూరు మండలాల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆదివారం పదవతరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ టెస్టుకు జిల్లా వ్యాప్తంగా 2100మంది హాజరయ్యారని ఎస్ఎఫ్ఐ నాయకులు జాఫర్, భీమేష్ అన్నారు. కార్యక్రమంలో టికానంద్, సతీష్, పెంచికలపేటలో ప్రవీణ్, కార్తీక్, నరసింహ, బెజ్జూరులో కళ్యాణ్, అర్జున్, ప్రశాంత్, జావీద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

టాలెంటు పరీక్షతో విద్యార్థులకు మేలు

కాగజ్‌నగర్: టాలెంటు పరీక్షతో విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుమ్మిడే భీమేష్ అన్నారు. ఈ పరీక్ష త్వరలో జరిగే వార్షిక పరీక్షకు తొలి మెట్టుగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ కమిటీ మెంబర్ త్రివేణి, ఉపాధ్యక్షురాలు అరుణ, పద్మ, మైపాల్, బాలకృష్ణ, ప్రేమలత, శ్రీకాంత్, హరీష్‌పవన్, బాలాజీప్రవీణ్,లక్ష్మణ్ పాల్గొన్నారు.

వివాహితపై దాడి.. అత్యాచారయత్నం

- ఫోన్ చేసినా స్పందించని పోలీసులు
- తీవ్రంగా గాయపడిన మహిళ ● ఆసిఫాబాద్ పట్టణంలో ఘటన

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 18: షీటీంల అవగాహన కార్యక్రమాలు, ఫ్రెండ్లీ పోలీసింగ్, మహిళలు నిర్భయంగా ఫిర్యాదు చేయాలి... ఇవీ జిల్లాలో పోలీసులు మహిళల భద్రత కోసం చేస్తున్న ప్రచారం. నిజమే.. ఇది కేవలం ఓ ప్రచారం మాత్రమే అని శనివారం రాత్రి రుజువైంది. ఆపదలో ఆడదానికి దిక్కెవరని సదరు మహిళ ఆవేదన చెందింది. వివరాల్లోకి వెళ్లితే శనివారం రాత్రి మద్యంమత్తులో కొందరు గుర్తుతెలియని యువకులు జిల్లా కేంద్రంలో వీరంగం సృష్టించారు. బాధిత మహిళ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఆసిఫాబాద్ పట్టణంలోని కంచుకోట కాలనీకి చెందిన ఓ వివాహిత పట్టణంలోని ఫ్యాన్సీ జనరల్ స్టోర్‌లో పనిచేస్తోంది. రోజులాగే పనిపూర్తి చేసుకుని రాత్రి ఇంటికి వెళ్తున్న క్రమంలో జంగంవాడ గిర్నీల కూడలి వద్ద మద్యం తాగిన కొంతమంది అడ్డుకొని అసభ్యంగా ప్రవర్తించారు. దాడిచేసి అత్యాచార యత్నానికి పాల్పడ్డారు. దీంతో సదరు వివాహిత కేకలు వేయడంతో యువకులు అక్కడినుంచి పారిపోయారు. ఈ దాడిలో వివాహితకు తలపై బలమైన గాయాలయ్యాయి. ఈ విషయమై పెట్రోలింగ్ పోలీసులకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చినా స్పందించలేదని బాధిత మహిళ ఆరోపించింది. ఇలాంటి దుండగులపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని బాధితురాలు డిమాండ్ చేసింది.

సంకల్ప యాత్రను విజయవంతం చేయాలి


మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 18: ఈనెల22,23 తేదీల్లో నిర్వహించే విజయసంకల్ప యాత్రను విజయవంతం చేయాలని బీజేపీ జిల్లాఅధ్యక్షుడు శ్రీనివాస్ కోరారు. ఆదివారం జిల్లా కార్యాల యంలో విజయ సంకల్పయాత్ర ప్రముఖ్ రాంనాథ్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పార్లమెంట్ నియోజకవర్గాలను అయిదు క్లస్టర్‌గా విభజించినట్లు తెలిపారు. వీటిలో కృష్ణమ్మ, భద్రకాళి, భాగ్యలక్ష్మి, రాజరాజేశ్వరి, కుమరం భీం పేర్లమీదుగా యాత్రలు ప్రారంభమవుతాయన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఈనెల 20న బాసరలో ప్రారంభమయ్యే యాత్ర, భైంసాలో జరుగనున్న బహిరంగ సభకు అస్సాం ముఖ్యమంత్రి హేమంత్ బిశ్వాస్‌వర్మ హాజరు కానున్నట్లు తెలిపారు. 22న జిల్లాలోని జైనూరులో యాత్ర ప్రవేశించి అక్కడ రోడ్‌షో నిర్వహిస్తామన్నారు. అనంతరం కెరమెరి మీదుగా సాయంత్రం జిల్లా కేంద్రానికి చేరుకుంటుందన్నారు. అదేరోజు కాగజ్‌నగర్‌కు చేరుకుంటుందని, తిరిగి 23న కాగజ్‌నగర్ కేంద్రంలో బహిరంగ సభ నిర్వహించి రెబ్బెన మీదుగా మంచిర్యాల జిల్లాలో యాత్ర ప్రవేశిస్తుందన్నారు. సమావేశంలో మురళీ, కృష్ణమూర్తి, రాజేందర్, కిరణ్, సొల్లు లక్ష్మిపాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీల్లో విద్యార్థి ప్రతిభ

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 18: గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఈనెల16నుంచి జరుగుతున్న జాతీయ స్థాయి అథ్లెటిక్‌పోటీల్లో ఆసిఫాబాద్ గిరిజన క్రీడా పాఠశాలలో 9వతరగతి చదువుతున్న ఎంసాక్షి అండర్-14 కిడ్స్ జావిలిన్‌త్రో విభాగంలో అత్యంత ప్రతిభకనబర్చి రికార్డు సృష్టించినట్లు గిరిజన సంక్షేమ క్రీడాఅధికారి మీనారెడ్డి, ప్రధానోపాధ్యాయుడు కృష్ణారావు తెలిపారు. జావిలిన్‌త్రో విభాగంలో 29.97మీటర్ల దూరంవిసిరి బ్రోంజ్‌మెడల్ సాధించిందన్నారు. ఉత్తమప్రతిభ కనబర్చిన సాక్షిని, శిక్షకుడు విద్యాసాగర్‌ను ట్రైబల్‌వెల్ఫేర్ డిప్యూటీడైరెక్టర్ రమాదేవి, ఏసీఎంవో ఉద్ధవ్, ఏటీడీవో క్షేత్రయ్య, జీసీడీవో శకుంతల, అసోసియేషన్ కార్యదర్శి సారంగపాణి, వెంకటేశ్వర్‌రెడ్డి, కోచ్ రమేష్, విజయ్, శంకర్, లక్ష్మణ్, అరవింద్, తిరుమల్, స్వప్న, తదితరులు అభినందించారు.

జాతరకు ఏర్పాట్లు పూర్తి

కాగజ్‌నగర్, ఫిబ్రవరి 18: ఈ నెల 21న జరిగే సమ్మక్క-సారలమ్మ జాతరకు ఏర్పాట్లు పూర్తి చేసినట్టు జాతర కమిటీ అధ్యక్షుడు తుమ్మ రమేష్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 21న జాతర ఉంటుందని తెలిపారు. భక్తులు అధికంగా వచ్చే అవకాశం ఉండటంతో బ్యారికేడ్లు ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు.

గ్రూపు-4 ర్యాంకర్‌కు సన్మానం


శివకృష్ణను సన్మానిస్తున్న విశ్వబ్రహ్మణ సంఘం నాయకులు

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 18: జిల్లా కేంద్రంలోని కంచుకోటకు చెందిన శ్రీరాం శివకృష్ణచారి ఇటీవల విడుదలైన గ్రూపు-4 పరీక్షలో రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం సాధించడంతో ఆదివారం వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో విశ్వబ్రహ్మణ (విశ్వకర్మ) సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శివకృష్ణ తల్లిదండ్రులను అభినందించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు భాస్కరచారి, సురేష్‌చారి, శ్రీరాములుచారి, వెంకటయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నేడు 108 కళాశాలతో శోభాయాత్ర

వాంకిడి, ఫిబ్రవరి 18: మండల కేంద్రంలోని ఇందిరానగర్ కాలనీలో నిర్వహించనున్న అభయాంజనేయస్వామి శివపంచాయతన విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో భాగంగా సోమవారం 108కలశాలతో శోభాయాత్ర నిర్వహించనున్నట్లు ఆలయకమిటీ సభ్యులు తెలిపారు. అలాగే గణపతిపూజ, పుణ్యాహవచనము, రుత్విక్‌వర్ణము, నాంది ముఖము, అంకు రార్పణ, నవగ్రహ, వాస్తు, యోగిని, క్షేత్రపాల, బ్రహ్మాది మండలస్థాపన, యాగశాల ప్రవేశం తదితర పూజలు నిర్వ హించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

26న మెగా జాబ్ మేళా

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 18: ఆసిఫాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈనెల 26న నిరుద్యోగ యువతీయువకులకు మెగా ఉద్యోగమేళా నిర్వహించనున్నట్లు ఎస్పీ సురేష్‌కుమార్ తెలిపారు. ఈ మేళాలో సుమారు 50 కంపెనీలకు చెందిన ప్రతినిధులు పాల్గొననున్నట్లు తెలిపారు. టెన్త్, ఇంటర్మీడియట్, పాలిటెక్నిక్, డిగ్రీ, పీజీ, ఎంబీఏ, ఎంసీఏ, బీటెక్, ఎంటెక్, ఫార్మసీ పూర్తిచేసిన యువతీ యువకులు జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు స్థానిక పోలీసుస్టేషన్‌లో ఎస్సైని సంప్రదించాలని, అలాగే మీబయోడేటాను సంబంధిత పోలీసుస్టేషన్‌లో నమోదు చేసుకోవాలన్నారు.



ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించాలి


మాట్లాడుతున్న సింగరేణి డైరెక్టర్ శ్రీనివాస్

మందమర్రిటౌన్, ఫిబ్రవరి 18: ఈ ఆర్థిక సంవత్సరం మందమర్రి ఏరియాకు నిర్దేశించిన లక్ష్యాలను ముందుగానే సాధించాలని డైరెక్టర్ (ఆపరేషన్‌అండ్‌పా) ఎన్‌వీకే శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మందమర్రి ఏరియాలోని కేకే ఓసీపీని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఓసీపీ ప్లాన్‌ను ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఉత్పత్తి లక్ష్యసాధనకు కేవలం 40రోజులు మాత్రమే సమయం ఉందన్నారు. దీన్నిదృష్టిలో ఉంచుకుని రక్షణతో కూడిన ఉత్పత్తిని వేగంగా సాధించాలన్నారు. ఆయనవెంట జీఎం మనోహర్, ఎస్‌వోటూ జీఎంరాజేశ్వర్‌రెడ్డి, అధికారులు నాగరాజు, రమేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు వరం స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్

కోల్‌బెల్ట్‌లో నిరుద్యోగులకు వరం స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ అని డైరెక్టర్ (ఆపరేషన్‌అండ్‌పా) ఎన్‌వీకే శ్రీనివాస్ అన్నారు. ఆదివారం పట్టణంలోని సింగరేణి సిమ్‌టార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్‌మెంట్‌సెంటర్‌ను ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ వృత్తి నైపుణ్య శిక్షణద్వారా ఉద్యోగావకాశాలు లభిస్తాయన్నారు. ఈ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో శిక్షణకు వచ్చేవారి కోసం మంచి సౌకర్యాలను ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో జీఎం మనోహర్, ఎస్‌వోటూ జీఎం రాజేశ్వర్‌రెడ్డి, సిమ్‌టార్ ఇన్‌చార్జీ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

కాలుష్యం తగ్గించేందుకు విద్యుత్ వాహనాలు


విద్యుత్ వాహనాన్ని ప్రారంభిస్తున్న సింగరేణి డైరెక్టర్

జైపూర్, ఫిబ్రవరి 18: కాలుష్యం తగ్గించేందుకు విద్యుత్‌వాహనాలు వాడుతున్నామని సింగరేణి డైరెక్టర్ సత్యనారాయణరావు పేర్కొన్నారు. ఆదివారం జైపూర్‌లోని ఎస్టీపీపీలో అద్దె ప్రతిపాదికన ఏర్పాటు చేసిన రెండు విద్యుత్‌వాహనాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికులు కూడా టూవీలర్ వాహనాలను సాధ్యమైనంతవరకు విద్యుత్‌వి వాడితే పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించినవారమవుతామన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని విద్యుత్ వాహనాలను అద్దె ప్రతిపాదికన పెట్టాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎస్టీపీపీ జీఎం బసివిరెడ్డి, సీఎంవోఏఐ అధ్యక్షుడు సముద్రాల శ్రీనివాస్, అధికారులు రామశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల ప్రశ్నించే గొంతుక సంజీవరెడ్డి

మందమర్రిటౌన్, ఫిబ్రవరి 18: ప్రపంచవ్యాప్తంగా కార్మికుల ప్రశ్నించే గొంతుగా తమయూనియన్ జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి అని ఐఎన్‌టీయూసీ సెక్రెటరీ జనరల్ జనక్‌ప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం హైదరాబాద్‌లో సంజీవరెడ్డి జన్మదినం సందర్భంగా యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జనక్‌ప్రసాద్ పాల్గొని మాట్లాడారు. ఏడు దశాబ్దాలకు పైగా కార్మికరంగంలో పనిచేస్తూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారన్నారు. పారిశ్రామిక ప్రగతి, కార్మికుల సంక్షేమానికి ఎనలేని సేవలందించారని తెలిపారు. ప్రభుత్వాలు ఇప్పటికైనా ఆయన సేవలను గుర్తించి పద్మశ్రీ పురస్కారం అందించాలన్నారు. అనంతరం కేక్ కట్ చేశారు.

నేడు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ప్రారంభం

మందమర్రిటౌన్, ఫిబ్రవరి 18: మందమర్రిలోని సింగరేణి సిమ్‌టార్ కార్యాలయంలో వృత్తి నైపుణ్యత శిక్షణ (స్కిల్‌డెవలప్‌మెంట్‌సెంటర్)ను సోమవారం సింగరేణియాజమాన్యం ప్రారంభించనుంది. ఈ కార్యక్రమానికి సీఎండీ బలరాం, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, మందమర్రి ఏరియా జీఎం మనోహర్ హాజరుకానున్నారు.

సదా మీ సేవలో ఆంధ్రజ్యోతి
అ చిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతికి
చందాదారులు గా చేరాలనుకుంటూన్నారా!
అయితే దిగువ పేర్కొన్న ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితె చాలు
మా సిబ్బంది తక్షణం వచ్చి మీకు ప్రతిక అందే ఏర్పాటు చేస్తారు
పత్రిక పంపిణిలో మీకు ఏమైనా అసౌకర్యం
ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు
మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు
మంచిర్యాల : 94929 68431
బెల్లంపల్లి : 77806 58811
కుమ్రంభీం ఆసిఫాబాద్ : 84639 54674
C.O : 99854 11276
ఇట్లు : బ్రాంచ్ మేనేజర్

A VI ANAND FANTASY
From the Director of
SUPER HIT నేడే చూడండి



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

కారు బోల్తా: ముగ్గురికి గాయాలు

సిరిసిల్ల క్రైం, ఫిబ్రవరి 18: సిరిసిల్ల పట్టణం బైపాస్ రహదారి కల్వర్టుపై అతివేగంగా వెలుతున్న ఓ కారు బోల్తా పడింది. ఆదివారం రాత్రి రగుడు బైపాస్ నుంచి వెంకటాపూర్ వైపు ముగ్గురు ప్రయాణికులతో కారు అతి వేగంగా వెళుతూ డ్రైవర్ బ్రేకు వేయడంతో కల్వర్టు వద్ద మూడు పల్టీలు కొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు ప్రయాణికులకు తీవ్రగాయాలయ్యాయి. వెంటనే క్షతగాత్రులను చికిత్స కోసం జిల్లా ఆస్పత్రికి తరలించారు. సంఘటనా స్థలాన్ని టౌన్ ఎస్ఐ శ్రీనివాసరావు సందర్శించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

సినిమా వార్తల కోసం
www.andhrajyothy.comను క్లిక్ చేయండి

ప్రమాదకరంగా గుంత

- రాకపోకలకు కాలనీవాసుల ఇబ్బందులు

- పట్టించుకోని అధికారులు

హాజీపూర్, ఫిబ్రవరి 18: మండలంలోని పెద్దంపేటలోని పద్మశాలి కాలనీలో గుంత ప్రమాదకరంగా మారింది. గ్రామపంచాయతీ సిబ్బంది నెలరోజుల క్రితం పైపులైన్ మరమ్మతు పనులు చేపట్టడానికి గుంతను తవ్వారు. పనులు పూర్తయినా గుంతను పూడ్చకపోవడంతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల పశువులు గుంతలో పడి ప్రమాదానికి గురయ్యాయని, వాహనదారులు ఈ దారి గుండా వెళ్లాలంటే భయపడుతున్నారని తెలిపారు. పంచాయతీ కార్యదర్శికి గుంతను పూడ్చివేయాలని చెప్పినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపించారు. అధికారులు స్పందించి గుంతను పూడ్చివేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.


కాలనీలో తవ్విన గుంత

రాజన్న క్షేత్రంలో భక్తుల రద్దీ

వేములవాడ, ఫిబ్రవరి 18: వేములవాడ రాజరాజేశ్వరస్వామి వారి దేవస్థానం ఆదివారం నాడు భక్తులతో రద్దీగా మారింది. మేడారం సమ్మక్కసారలమ్మ జాతరకు ముందు శ్రీ రాజరాజేశ్వరస్వామి వారిని దర్శించుకునే ఆనవాయితీ ప్రకారం ఆదివారం పెద్దసంఖ్యలో భక్తులు వేములవాడకు తరలివచ్చారు. ఈ సందర్భంగా వారు ఆలయ కల్యాణ కట్టలో తలనీలాలు సమర్పించి ధర్మగుండంలో పవిత్ర స్నానాలు ఆచరించారు. అనంతరం సర్వదర్శనం, శీఘ్ర దర్శనం క్యూలైన్ల మీదుగా ఆలయంలోకి చేరుకొని శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు శ్రీ స్వామివారికి ప్రీతిపాత్రమైన కోడె మొక్కు చెల్లించుకున్నారు. అధిక రద్దీ కారణంగా గర్భాలయ ప్రవేశం నిలిపివేసి శీఘ్ర దర్శనం అమలు చేస్తున్నారు. బద్ది పోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ కొనసాగింది. భారీ సంఖ్యలో భక్తులు బద్ది పోచమ్మ అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించు కున్నారు. గత వారంతో పోలిస్తే భక్తుల సంఖ్య స్వల్పంగా తగ్గినప్పటికీ స్వామివారి దర్శనం త్వరగా జరగడానికి వీలుగా ఆలయ అధికారులు తగిన ఏర్పాట్లు చేపట్టారు.

ప్రయాణికురాలి బ్యాగునుంచి రూ. లక్ష మాయం

సిరిసిల్ల క్రైం, ఫిబ్రవరి 18: సిరిసిల్ల పట్టణంలోని పాతబస్టాండ్‌లో ఓ ప్రయాణికురాలి నుంచి లక్ష రూపాయలు మాయమైన సంఘటన ఆదివారం వెలుగుచూసింది. కోనరావుపేట మండలంలోని మల్కపేట గ్రామానికి చెందిన లిఖిత ఓ బ్యాగులో లక్ష రూపాయలు పెట్టుకొని ముస్తాబాద్‌లోని ఓ శుభకార్యానికి హాజరయ్యేందుకు ఇంటి వద్దనే ఆటో ఎక్కింది. సిరిసిల్లలోని పాతబస్టాండ్‌కు చేరుకొని ముస్తాబాద్ వెళ్లేందుకు ఆర్టీసీ బస్సు ఎక్కింది. బస్సు ఎక్కిన కొంతసేపటికి ఆమె బ్యాగ్ చూసుకుంది. అందులో ఉన్న లక్ష రూపాయలు మాయం అయ్యాయి. ఇంతకీ ఆ రూ.1 లక్ష బస్సులో ఎక్కేటపుడు ఎవరైనా కొట్టేశారా, ఆటోలో వచ్చేటపుడే ఎవరైనా తీసుకున్నారా అనేది ప్రయాణికురాలికి తెలియ డంలేదు. దీంతో బస్సు దిగి పోలీసులకు సమాచారం ఇచ్చింది. టౌన్ సీఐ రఘుపతి, టౌన్ ఎస్ఐ శ్రీనివాసరావు పాతబస్టాండ్ చేరుకొని ఆర్టీసీ బస్సును తనిఖీ చేశారు. ఆ తర్వాత ఆటోలో వచ్చిన ప్రయాణికుల వివరాల ను సేకరించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు టౌన్ సీఐ రఘుపతి తెలిపారు.


రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

మల్యాల, ఫిబ్రవరి 18: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఓ యువకుడు ఆదివారం మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని గొల్లపల్లెకు చెందిన పెరుగు శేఖర్(25)అనే యువకుడు శనివారం రాత్రి జగిత్యాల నుంచి వస్తుండగా రాజారం వద్ద శేఖర్ ద్విచక్రవాహనం, మరో ద్విచక్రవాహనం ఢీకొన్నాయి. దీంతో శేఖర్ తలకు తీవ్ర గాయాలు కాగ చికిత్స కోసం జగిత్యాలకు తరలించారు. మెరుగైన చికిత్స కోసం అక్కడి నుంచి కరీంనగర్ తీసుకెళ్లగా ఆదివారం వేకువజామున చికిత్స పొందుతూ మృతి చెందాడు. కుటుంబసభ్యులు పోలీసులకు పిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

అనారోగ్యంతో యువకుడి ఆత్మహత్య

తంగళ్లపల్లి, ఫిబ్రవరి 18: తంగళ్లపల్లి మండలం ఇందిరమ్మకాలనీలో అనారోగ్యంతో గుండం రాజు(32) అనే యువకుడు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసుల కథనం... కామారెడ్డి జిల్లా అంబారీపేట గ్రామానికి చెందిన గుండం రాజు మూడు సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం చేసుకుని ఇందిరమ్మకాలనీలో జీవిస్తున్నాడు. రెండు సంవత్సరాల క్రితం ఉపాధి కోసం గల్ఫ్ వెళ్లగా అనారోగ్యం భారిన పడి ఏడు నెలల క్రితం స్వదేశానికి తిరిగి వచ్చాడు. అనారోగ్యంతో పని సైతం చేయలేని పరిస్థితిలో తీవ్ర మనస్తాపానికి గురైన రాజు ఆదివారం ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల




ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల




CONTACT NO: 6309706910

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



GEETHA FILM DISTRIBUTERS

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల




దేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
మరియు మీ అభిమాన థియేటర్లలో
SRI VIJAYA FILMS

కన్నెపల్లి తహసీల్దార్‌గా శ్రావణ్‌కుమార్

కన్నెపల్లి, ఫిబ్రవరి 18 : కన్నెపల్లి తహసీల్దార్‌గా శ్రావణ్‌కుమార్ ఆదివారం బాధ్యత లు స్వీకరించారు. శ్రావణ్‌కుమార్ హుజూరాబాద్‌నుంచి బదిలీపై కన్నెపల్లికి వచ్చారు. గతంలో ఇక్కడ పనిచేసిన దత్తు ప్రసాద్‌రావు కుమరం భీం ఆసిఫాబాద్‌కు జిల్లాకు బదిలీ అయ్యారు.

శాస్త్రీయతను కనుమరుగు చేస్తున్న పాలకులు

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 18: పాలకులు శాస్త్రీయతను కనుమరుగు చేస్తున్నారని విజ్ఞాన దర్శిని ఫౌండర్ రమేష్ అన్నారు. శ్రీరాంపూర్‌లోని సీఐటీయూ కార్యాలయంలో 'మతోన్మాదం- సైన్స్-పాలకుల వైఖరి' అనే అంశంపై ఆదివారం నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. నేటి సమాజంలో శాస్త్రీయత చాలా ముఖ్యమైందన్నారు. కానీ కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం 104 ఏళ్ల ఉన్న ఇండియన్ సైన్స్ కాంగ్రెస్‌కు నిధులు ఇవ్వడం లేదన్నారు. ఆకలి, నిరుద్యోగం, విద్యం, వైద్యం, ఉపాధి, కనీస వేతనం వంటి వాటికి పరిష్కారం చూపాలన్నారు. కార్యక్రమంలో శోభారాణి, అలీ, మహేష్, రాజేశం, ప్రజా సంఘాల నాయకులు చందు, పున్నం, రవీందర్, అశోక్, దుంపల రంజిత్‌కుమార్ పాల్గొన్నారు.







జాతర పనులు వేగంగా పూర్తి చేయాలి

- భక్తులకు అసౌకర్యం లేకుండా చూడాలి
- ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు

ఏసీసీ, ఫిబ్రవరి 18: మంచిర్యాల జిల్లాకేంద్రంలోని గోదావరి తీరంలో ఈనెల 21 నుంచి నిర్వహించనున్న సమ్మక్క సారలమ్మజాతర పనులు వేగంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు అన్నారు. గోదావరి తీరంలో జాతర ఏర్పాట్లను ఆదివారం ఎమ్మెల్యే పరిశీలించారు. అధికారులను పనుల పురోగతిపై అడిగి తెలుసుకున్నారు. అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. నూతనంగా నిర్మిస్తున్న షెడ్లు, మహిళలు దుస్తులు మార్చుకునే గది, స్నానపు గదుల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలన్నారు. భక్తులకు తాగునీటి వసతి కల్పించాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని పోలీసులను ఆదేశించారు. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ప్రతి రోజు పారిశుధ్య పనులు చేపట్టాలని, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్, ఇంజనీర్ మధుకర్, ఏసీపీ ఆర్. ప్రకాష్, మున్సిపల్ చైర్మన్ ఉప్పలయ్య, వైస్ చైర్మన్ సల్ల మహేష్, కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు తూముల నరేష్, బ్లాక్ అధ్యక్షుడు పూదరి తిరుపతి, నాయకులు కౌన్సిలర్లు, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

నస్పూర్: నస్పూర్ పట్టణం సీసీసీ ముక్కిడి పోచమ్మ దేవాలయం సమీపంలో నిర్వహించే సమ్మక్క-సారక్క జాతర ఏర్పాట్లను ఆదివారం ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు పరిశీలించారు. జాతర సమయం దగ్గర పడుతున్నందున సౌకర్యాలను పూర్తి చేయాల న్నారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు, సౌకర్యాలను చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సుర్మిళ్ల వేణు, వైస్ చైర్‌పర్సన్ గెల్లు రజిత-మల్లేష్, కౌన్సిలర్లు తెనుగు లావణ్య-దేవేందర్, పూదరి కుమార్, సిడాం మహేష్, పట్టణ పార్టీ అధ్యక్షుడు సుధాకర్, నాయకులు ధరణి మదుకర్, అనవర్తి రాజేశ్, కోడూరి విజయ్ కుమార్, కలీద్ తదితరులు పాల్గొన్నారు.

లక్సెట్టిపేటరూరల్: సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే ప్రజలకు సరైన సౌకర్యాలు కల్పించాలని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు


జాతర పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు

అన్నారు. లక్సెట్టిపేట మున్సిపాలిటీలోని ఇటిక్యాల గోదావరి తీరంలో మరో రెండు రోజుల్లో జరగనున్న సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను ఆదివారం ఎమ్మెల్యే పరిశీలించారు. అధికారులకు తగిన సూచనలు చేశారు. వన దేవతలను దర్శించుకున్నారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెల్లానాగభూషణం, కౌన్సిలర్ గడికొప్పుల ఉమాదేవికిరణ్, వెంకటేష్, కమిటీ అధ్యక్షుడు నిమ్మ రత్నాకర్, పెట్టం శ్రీను, పింగళి రమేష్, శివ, చిన్న రమేష్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

అరకొర వసతులు

- అసౌకర్యాల్లో అంగన్‌వాడీ కేంద్రాలు
- అద్దె భవనాలతో సిబ్బంది అవస్థలు
- పట్టించుకోని అధికారులు


అద్దె భవనంలో కొనసాగుతున్న అంగన్‌వాడీ కేంద్రం

భీమారం, ఫిబ్రవరి 18: మాతా శిశు సంరక్షణ ధ్యేయంగా పనిచేస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలు అసౌకర్యాల్లో మగ్గుతున్నాయి. మండల వ్యాప్తంగా 29 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. కేంద్రాలకు పక్కా భవనాలు లేక పిల్లలు, గర్భిణులు ఇబ్బందు లు పడుతున్నారు. ఇరుకైన అద్దె గదుల్లో అంగన్‌వాడీ కేంద్రాలు నిర్వహిస్తూ అవస్థలు పడుతున్నారు. 29 అంగన్‌వాడీ కేంద్రాల్లో నాలుగు అద్దె భవనాల్లో నడుస్తుండగా 18 ప్రభుత్వ పాఠశాలల్లో, 7 ప్రీస్కూల్ ద్వారా నడుస్తున్నాయి. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు 115, బాలింతలు 133 మంది, 7 నె లల నుంచి మూడు సంవత్సరాల పిల్లలు 138 మంది , అంగన్ వాడీ ప్రీస్కూల్ ద్వారా విద్యను పొందుతున్న 491 మంది ఉన్నారు.

పక్కా భవనాలు లేక..

అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రభుత్వ పక్కా భవనాలు లేకపోవడంతో ఇరుకు గద్దె గదుల్లో కేంద్రాలను నిర్వహిస్తుండడంతో పిల్లలు, గర్భిణులు, బాలింతలతో పాటు టీచర్లు, ఆయాలు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో అద్దె రూ. 1000 వరకు ఉంది. ప్రస్తుతం రూ. 3 వేలకు ఉండడంతో అంగన్‌వాడీ కేంద్రాల నిర్వాహకులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు అద్దె రాకపోవడంతో టీచర్లు వారి వేత నాల నుంచి అద్దెలు చెల్లిస్తున్నారు. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలకు పక్కా భవనాలు నిర్మించి మెరుగైన సౌకర్యాలు కల్పిస్తే పిల్లలకు చక్కని ప్రీస్కూల్ విద్య అందుతుందని పలువురు చెబుతున్నారు. 29 మంది అంగన్‌వాడీ కేంద్రాల్లో 27 మంది అంగన్‌వాడీ టీచర్లు, 27 మంది ఆయాలు పనిచేస్తున్నారు. బూరుగుపల్లి, ఆరేపల్లి గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాల్లో టీచర్లు, ఆయాలు లేరు. అలాగే భీమారం 5, పోలంపల్లి కేంద్రాల్లో ఆ యాలు లేక పిల్లలు ఇబ్బందులు పడుతున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలు ఆడుకునేందుకు సరైన ఆట వస్తువులు, అక్షర మాల పట్టికలు లేవు. గత ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలను పట్టించుకోకపోవడంతో అంగన్‌వాడీ కేంద్రాలు అరొకర వసతుల మధ్య కొనసాగాయి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అంగన్ వాడీ కేంద్రాలకు పక్కా భవనాలు నిర్మించడంతో పాటు కేంద్రాల్లో సౌకర్యాలు, పిల్లలు ఆడుకునేందుకు ఆట వస్తువులు కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.


అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లల చేతులను శుభ్రం చేస్తున్న ఆయా

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

భీమిని, ఫిబ్రవరి 18: మండలంలోని ఖర్జిభీంపూర్ గ్రామంలో బీసీ కాలనీలో ఆదివారం గ్రామ తాజా మాజీ సర్పంచు కట్కం సవిత విజయ్ కుమార్ రోడ్డు పనులను ప్రారంభించారు. జాతీయ ఉపాధిహామీ నిధులలు 6 లక్షలతో 160 మీటర్ల రహదారి పనులను ఆమె ప్రారంభించారు. గత కొన్నేలుగా రోడ్డు సరిగా లేక కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డు పనులు ప్రారంభం కావడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాధం లక్ష్మీనారాయణ, నాయకులు మాధవరపు నర్సింగరావు పాల్గొన్నారు.

మూఢ నమ్మకాలను విశ్వసించొద్దు

నెన్నెల, ఫిబ్రవరి 18 : ప్రజలు మూఢ నమ్మకాలను విశ్వసించొద్దని బెల్లంపల్లి రూరల్ సీఐ అఫ్జలుద్దీన్ అన్నారు. నెన్నెల పోలీస్‌స్టేషన్ పరిధిలోని కర్జీ, జంగల్‌పేట్ గ్రామాల్లో మూఢ నమ్మకాలపై ఎస్సై శ్యామ్ పటేల్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహించారు. సీఐ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కొందరు స్వలాభం కోసం చెప్పే మాటలు నమ్మి మంత్రాలు, చేతబడి పేరిట మోసపోవద్దన్నారు. ఏదైనా అనారోగ్యం కలిగితే వైద్యులను సంప్రదించి చికిత్స పొందాలన్నారు. మంత్రాల నెపంతో ఎవరినైనా దూషించడం, బంధించడం చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువతీ, యువకులు చదువుపై దృష్టి సారించాలన్నారు. మత్తు పానీలకు అలవాటుపడవద్దని సూచించారు.

ఎమ్మెల్యేను కలిసిన ఏసీపీ

బెల్లంపల్లి, ఫిబ్ర వరి 18: బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్‌వెంకటస్వామిని బెల్లంపల్లి నూతన ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన రవికుమార్ ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేకు పూల మొక్కను అందజేశారు. నియోజకవర్గంలో శాంతి భద్రత అంశాలపై చర్చించారు.


ఎమ్మెల్యేకు పూల మొక్కను అందజేస్తున్న ఏసీపీ

అక్కడ పోస్టింగ్.. ఇక్కడ విధులు

- బదిలీ అయినా.. స్థానికంగా హాజరు
- తెలిసినా పట్టించుకోని అధికారులు

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 18: శ్రీరాంపూర్ ఏరియాలో పనిచేసిన ఈపీ ఆపరేటర్లు గతేడాది బదిలీ అయ్యారు. కొంతమంది మాత్రం అనధికారికంగా ఇక్కడ విధులు నిర్వర్తిస్తున్నారు. హాజరు కూడా పడుతోంది. వారి విషయం తెలిసినా అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. నిబంధనలు పాటించకపోవడంతో సంస్థకు ఆర్థికంగా నష్టం జరుగుతోంది.

ఏడాది క్రితం బదిలీ..

బెల్లంపల్లి రీజియన్ వ్యాప్తంగా గతేడాది జూలైలో 20మందిని మణుగూరు ఏరియాకు బదిలీచేశారు. రిలీవింగ్ లెటర్లు కూడా ఇచ్చేశారు. బదిలీ అయిన వారిలో చాలామంది స్థానికులు కావడం, కుటుంబాలు ఇక్కడే స్థిరపడడం, అనారోగ్య కారణాలు, రిటైర్‌మెంట్‌కు దగ్గరగా ఉండడం, తదితర కారణాలతో మణుగూరుకు వెళ్లేందుకు విముఖత చూపారు. కానీ అధికారులు మాత్రం ససేమిరా అనడంతో తప్పనిసరి పరిస్థితి ఏర్పడింది.

పరపతి ఉపయోగించి..

బదిలీ అయిన వారిలో తొమ్మిదిమంది మణుగూరులోనే విధులు నిర్వహిస్తున్నారు. ఆరుగురు ఓ ప్రజాప్రతినిధి అండతో రామగుండం ఏరియాకు తిరిగి బదిలీపై వచ్చారు. మరో ఐదుగురు మాత్రం మరో ప్రజాప్రతినిధి అండతో శ్రీరాంపూర్ ఏరియాలోనే కొనసాగుతున్నారు.

నిబంధనలు కాదని..

నిబంధనల ప్రకారం ఐదుగురు ఈపీ ఆపరేటర్లు బదిలీ అయినచోట రిపోర్టు చేసి విధులు నిర్వర్తించాలి. వారికి హాజరు కూడా అక్కడే వేయాలి. రిలీవింగ్ లెటర్లు ఇచ్చిన తరువాత శ్రీరాంపూర్ ఏరియాలో హాజరు పడా లంటే సాధ్యం కాదు. కంప్యూటర్‌లో వీరి పేర్లకు లాక్ ఉండడమే కారణం.

అధికారుల అండతో..

రాజు తలుచుకుంటే దెబ్బలకు కొదవా అన్నట్లు శ్రీరాంపూర్ ఏరియాలో ఉన్నవారికి ఇక్కడే హాజరు పడుతోంది. స్థానికంగానే విధులు నిర్వర్తిస్తు న్నారు. ప్రతి రోజు లాక్ ఓపెన్ చేసి హాజరు వేసేలా అధికారులు ఏర్పాట్లు చేశారు.

అందరికీ ఒకే నిబంధన ఉండదా?

సంస్థలో పనిచేసే చిన్నస్థాయి ఉద్యోగి నుంచి పెద్ద స్థాయి ఉద్యోగి వరకే ఒకే నిబంధనను అనుసరించాలి. కానీ అయిన వారికి ఆకుల్లో.. కాని వారికి కంచాల్లో అన్న చందంగా ఏరియా రథసారథి వ్యవహరిస్తున్నారని ఉద్యోగులు ఆరోపిస్తున్నారు.

ఆపరేటర్ల కొరత..

ఈపీ ఆపరేటర్లు శ్రీరాంపూర్ ఏరియాలో అదనంగా ఉన్నారని, మణు గూరు ఏరియాలో అవసరం ఉందని బదిలీ చేశామని అధికారులు చెప్తు న్నారు. కానీ అక్కడ కూడా షిఫ్ట్‌కు పది మంది అదనంగా ఉంటున్నారని, అంతేకాకుండా చిన్న పని నుంచి వాహనాలు నడిపే వరకు వారినే ఉపయోగిస్తున్నారని అక్కడికి బదిలీపై వెళ్లిన వారు చెప్తున్నారు. ఈ తరుణంలో తమకు 17మంది ఈపీ ఆపరేటర్లు కావాలంటూ ఇటీవల ఇందారం ప్రాజెక్ట్ అధికారి శ్రీరాంపూర్ జీఎంకు దరఖాస్తు చేసినట్లు తెలిసింది. అక్కడ యంత్రాలు ఎక్కువగా ఉండగా, ఉద్యోగులు తక్కువగా ఉన్నారు. ఉన్న ఆపరేటర్లకు ఓటీలు ఇచ్చి పనులు చేయించుకుంటున్నారు. శ్రీరాంపూర్ ఓసీపీలో ఇటీవల పలు నూతన యంత్రాలు వచ్చాయి. వాటిని నడిపేందుకు 30నుంచి 40మంది వరకు ఈపీ ఆపరేటర్ల అవసరం ఉంది. కానీ అందుబాటులో లేరు. శ్రీరాంపూర్ ఏరియాలో ఈపీ ఆపరేటర్ల లభ్యత లేకపోవడంతో మందమర్రి, బెల్లంపల్లి ఏరియాల నుంచి డిప్యూటేషన్‌పై ఇక్కడికి పంపాలని అధికారులు నిర్ణయించినట్లు తెలిసింది. ఇక్కడ ఉన్న ఆపరేటర్లను వేరే ఏరియాకు పంపించి, ఇతర ఏరియాల నుంచి శ్రీరాంపూర్‌కు డిప్యూటేషన్‌పై ఈపీ ఆపరేటర్లను తీసుకురావడం ఏమిటని ఉద్యోగులు ప్రశ్నిస్తున్నారు. ఇది అనాలోచిత చర్యగా భావిస్తున్నారు. అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఈ విషయాలన్నీ తెలిసినా ఏరియా జీఎం మిన్నకుంటున్నారని ఆరోపిస్తున్నారు. సింగరేణి సీఎండీ బలరాం స్పందించి హాజరు వ్యవహారంపై విచారణ జరిపించాలని ఉద్యోగులు కోరుతున్నారు.

సమ్మక్క, సారలమ్మ మొక్కులు షురూ


కాగజ్‌నగర్‌లో అమ్మవారికి మొక్కుతున్న భక్తులు


రెబ్బెనలో మొక్కులు తీర్చుకుంటున్న భక్తులు

రెబ్బెన, ఫిబ్రవరి 18: గంగాపూర్ శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయం లక్ష్మీపూర్ కంకవనంలోని సమ్మక్క, సారలమ్మ గద్దెల వద్ద ఆదివారం భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. రెబ్బెన మండలంతో పాటు వివిధ గ్రామాలకు చెందిన భక్తులు ఉదయం నుంచి సాయంత్రం వరకు వచ్చి తల్లి వద్ద బంగారం సమర్పించారు. ఈ సందర్భంగా పూజారులు గొల్లపెల్లి సత్యమ్మ, దేవర వినోద్ మాట్లాడుతూ ఈనెల 21న సారలమ్మ, 22న సమ్మక్క గద్దెలపై కొలవు తీరుతారని తెలిపారు.

కాగజ్‌నగర్‌లో..

కాగజ్‌నగర్: కాగజ్‌నగర్ పట్టణంలో ఆదివారం భక్తులు సమ్మక్క, సారలమ్మను దర్శించుకున్నారు. పట్టణంతోపాటు ఆయా మండలాలకు చెందిన భక్తులు వివిధ దుకాణాల్లో నిలువెత్తు బంగారాన్ని(బెల్లం) తూకం వేసుకొని స్థానిక పెద్దవాగులో గల సమ్మక్క, సారలమ్మ గద్దెల వద్దకు వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.

అవిశ్వాసంపై హైకోర్టు స్టే ఇచ్చింది: ఎంపీపీ


హైకోర్టు స్టేపత్రాన్ని చూపిస్తున్న ఎంపీపీ సువర్ణ

సిర్పూర్(టి), ఫిబ్రవరి 18: ఈనెల 5న కాగజ్‌నగర్ ఆర్డీవోకు తనపై వైస్‌ఎంపీపీ సత్యనారాయణతోపాటు ఐదుగురు ఎంపీటీసీలు అవిశ్వాసంపై నోటీసులు అందజేసినట్లు ఎంపీపీ సువర్ణ తెలిపారు. దీంతో కాగజ్‌నగర్ ఆర్డీవో 8మంది ఎంపీటీసీలకు ఈనెల 27న అవిశ్వాస తీర్మాణానికి హాజరు కావాలని నోటీసులు జారీచేశారు. దీంతో తాను న్యాయంకోసం హైకోర్టును ఆశ్రయించానని తెలిపారు. దీంతో తమవైపు న్యాయవాది 27నఅవిశ్వాసం నిలిపివేయాలని స్టేఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలపరిషత్ అభివృద్ధి పనులలో ఎలాంటి అవినీతికి పాల్పడలేదన్నారు. అన్ని సమావేశాలకు హాజరయ్యాయని, తాను దళిత మహిళ అయినందున తనను చిన్నచూపు చూస్తున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. ఆమెవెంట ఎంపీటీసీ తుకారాం, నాయకులు విక్రం, తిరుపతి, ఫారుక్‌హుస్సేన్, ఫారుక్ అహ్మద్, ఇప్పతుస్సేన్, ఉమాజీ తదితరులు ఉన్నారు.


భక్తి శ్రద్ధలతో బీరన్న పూజలు

కౌటాల, ఫిబ్రవరి 18: మండలంలోని శిర్సా గ్రామంలో బీరన్న కల్యాణోత్సవాన్ని ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం 4గంటలకు గ్రామంలోని ప్రతి ఇంటినుంచి మహిళలు బోనాలతో బీరన్న ఆలయం వరకు ఒగ్గుడోలు కళాకారులతో వచ్చి స్వామివారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం గావుపిల్ల ఇచ్చిస్వామి వారికి పట్నాలు వేశారు. గ్రామంలో ప్రజలందరికి చెందిన గొర్రెలు, మేకల మందపై సరు చల్లి తమగొర్రెలు, మేకలు నల్లంగా ఉండాలని, సిరిసంపదలు తమకుఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. బీరయ్య కామరాతి కల్యాణం చేశారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు శంకర్, పోశమల్లు, బీరయ్య, తిరుపతి, జగ్గయ్య, శ్రీశైలం, భీమసేన తదితరులు పాల్గొన్నారు.


బోనాలతో వస్తున్న మహిళలు

కంపు కొడుతున్న మార్కెట్ డ్రైనేజీలు

మందమర్రిటౌన్, ఫిబ్రవరి 18: మందమర్రి మార్కెట్ దుర్వాసన వెదజల్లుతోంది. డ్రైనేజీలు కంపుకొడుతున్నాయి. వివిధ పనుల నిమిత్తం మార్కెట్ వెళ్లే ప్రజలు వాసన భరించలేక ముక్కులు మూసుకునే పరిస్థితులు నెలకొన్నాయి. మార్కెట్‌లోని ఆంధ్రాబ్యాంకు కాలనీలో తీవ్రదుర్వాసన వెదజల్లుతోంది. దీనికితోడు చేపల, కూరగాయల మార్కెట్‌లో అయితే పరిస్థితి మరింత అధ్వానంగా ఉంది. డ్రైనేజీలను అసలు శుభ్రం చేయడం లేదు. దీనికి తోడు వ్యాపారులు కాలువలపై కూడా నిర్మాణాలు చేపట్టారు. వాటినితొలగిస్తే తప్ప డ్రైనేజీలు శుభ్రం చేయలేమని మున్సిపల్ అధికారులు చెబుతున్నారు. చెత్త వేసేందుకు బుట్టలను అమర్చగా అవినిరూపయోగంగా మారాయి. వాటిలో ఎవరు చెత్తవేయడం లేదు. ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణం అయితే మారి దుర్గంధం వెదజల్లుతుండడంతో ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. కాలువలపై చేపట్టిన నిర్మాణాలను తొలగించి డ్రైనేజీలు శుభ్రం చేయాలని ప్రజలు కోరుతున్నారు.



మేడారం జాతరకు 365 బస్సులు

శ్రీరాంపూర్‌లో బస్సును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు

- జిల్లా నుంచి వెళ్లే ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు
- మహిళలకు ఉచిత ప్రయాణం
- మహాలక్ష్మి పథకంతో రద్దీ పెరిగే అవకాశం
- ఏర్పాట్లు చేస్తున్న ఆర్టీసీ అధికారులు

నస్పూర్/శ్రీరాంపూర్, ఫిబ్రవరి 18: మేడారం జాతరకు జిల్లా నుంచి వెళ్లే ప్రజలు ఇబ్బందులు పడకుండా 365 బస్సులు అధికారులు ఏర్పాటు చశారు. ఈ నెల 21వ తేదీ నుంచి 24వ తేదీ వరకు మేడారం జాతర జరుగనుంది. ఈ నేపథ్యంలో జాతరకు వెళ్లేందుకు భక్తులు సిద్ధమయ్యారు. దీంతో రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ భక్తుల కోసం ప్రత్యేకంగా బస్సులు నడుపుతోంది. ఈ బస్సులను ఆదివారం మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు పలు చోట్ల ప్రారంభించారు.

● జిల్లాలో ఆరు పాయింట్లు..

మేడారం జాతరకు ఆర్టీసీ సంస్థ భక్తులను మేడారం తరలించడానికి 365 బస్సులను నడిపిస్తోంది. దీని కోసం జిల్లాలో ఆరు పాయింట్లను ఏర్పాటు చేసింది. అయితే గత జాతరకు కంటే ఈ జాతరకు బస్సు చార్జీలు రూ. 50 నుంచి 80 రూపాయల వరకు పెరిగాయి. మంచిర్యాల జిల్లాలో ఐదు పాయింట్లు, ఆసిఫాబాద్ జిల్లా ఒక్క పాయింట్ ద్వారా మేడారంకు బస్సులను నడిపించడానికి ఆర్టీసీ అధికారులు గుర్తించారు. రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకం కింద మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం అమలు చేస్తోంది. జాతరకు వచ్చే మహిళలకు ఉచిత ప్రయా ణం వర్తిసుందని మంత్రి సీతక్క ఇప్పటికే ప్రకటించారు. మంచిర్యాల జిల్లాలోని చెన్నూరు, శ్రీరాంపూర్, మందమర్రి, మంచిర్యాల, బెల్లంపల్లితో పాటు కుమరం భీం ఆసిఫాబాద్ ఆర్టీసీ ప్రత్యేక పాయింట్ల నుంచి భక్తులను మేడారం తరలించాలని నిర్ణయించారు. రెండేళ్లకోసారి నిర్వహిం చే మహా జాతరకు ఆర్టీసీ సంస్థ జిల్లా నుంచి వెళ్ళే భక్తులను జాతర కు, దర్శనం మొక్కుల అనంతరం తిరుగు ప్రయాణంలో భక్తులను గమ్య స్థానాలకు ఆర్టీసీ చేర్చుతుంది. మేడారం జాతరకు 365 బస్సులను ఏర్పాటు చేసి దాదాపు లక్షకు పైగా ప్రయాణికుల రాకపోకలు సాగించే విధంగా ఆర్టీసీ లక్ష్యంగా నిర్ణయించింది. ఫిబ్రవరి 18 నుంచి 24వ తేది వరకు మేడారం మహాజాతరకు భక్తుల తరలింపుకు జిల్లాలో ఆరు మేడారం జాతర పాయింట్ల నుంచి బస్సులను ప్రారంభించింది. ఆర్డీనరీ, ఎక్స్‌ప్రెస్, పల్లెవెలుగు బస్సులు మేడారంకు జాతరకు భక్తులను తరలించడం ప్రారంభించాయి.

నేటి నుంచి పూర్తి స్థాయిలో బస్సులు

- రవీంద్రనాథ్, మంచిర్యాల డిపో మేనేజర్



మేడారం జాతరకు సోమవారం నుంచి పూర్తి స్థాయిలో బస్సులు అందుబాటులో ఉంటాయి. మంచిర్యాల డిపో పరిధిలో 365 బస్సులు నడుపుతున్నాం. గతంలో రోజుకు 700 ట్రిప్పులు వేశాం. ఈసారి మహా లక్ష్మి పథకం అమలులో ఉండడంతో మరో 300 ట్రిప్పులు అదనంగా నడపాల్సి రావచ్చు. ఈ పథకంలో ఉచితంగా ప్రయాణించే అవకాశం ఉండడంతో మహిళా ప్రయాణికులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది. వివిధ పాయింట్లలో అవసరమైన మేర సిబ్బందిని వినియోగిస్తున్నాం. వారు ప్రయాణికులకు సహకరిస్తారు.

● బస్సు చార్జీల పట్టిక..



మంచిర్యాల పాయింట్ నుంచి 110 బస్సులు, చెన్నూరు-65 బస్సులు, శ్రీరాంపూర్ -45 బస్సులు, మందమర్రి-65, బెల్లంపల్లి-10, ఆసిఫాబాద్-70 బస్సులు ఆయా పాయింట్ వద్ద నుంచి భక్తులను మేడారం చేర్చను న్నాయి. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, భైంసా, నిర్మల్, ఉట్నూరు, మంచిర్యాల డిపోలకు చెందిన బస్సుల ఆయా పాయింట్ల నుంచి బస్సులు ప్రారంభ మయ్యాయి. చెన్నూరు నుంచి మేడారం 202 కిలో మీటర్ల దూరం ఉంటుంది. పెద్దలకు రూ. 420, పిల్లలకు రూ. 230, శ్రీరాంపూర్ నుంచి 190 కిలో మీటర్ల దూరం కాగా, పెద్దలకు రూ. 400, పిల్లలకు రూ. 210, మందమర్రి 215 కిలో మీటర్ల దూరం కాగా, పెద్దలకు రూ. 450, పిల్లలకు రూ. 240, మంచిర్యాల 200 కిలో మీటర్ల దూరం కాగా, పెద్దలకు రూ. 410, పిల్లలకు రూ. 220 బెల్లంపల్లి 225 కిలో మీటర్ల దూరం కాగా, పెద్దలకు రూ. 460, పిల్లలకు రూ. 250, ఆసిఫాబాద్ 265 కిలో మీటర్ల దూరం కాగా, పెద్దలకు రూ. 550, పిల్లలకు రూ. 290గా నిర్ణయించారు. మేడారం జాతరకు వెళ్లే భక్తులు తిరు గు ప్రయాణంలో మంచిర్యాల వైపు రావాలంటే మేడారం బస్ స్టేషన్‌లో 14వ నంబర్ క్యూ లైన్ వద్ద ఉండాలని ఆర్టీసీ అధికారులు సూచిస్తున్నారు. దీనివల్ల ఇబ్బందులు తలెత్తవని, సులభంగా మంచిర్యాలకు చేరుకోవచ్చని చెబుతున్నారు.

ఆరు గ్యారంటీలను అమలు పరుస్తాం

- ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 18: తెలంగాణ రాష్ట్రంలో ఆరు గ్యారంటీలను తప్పకుండా అమలుపరుస్తామని, ఇప్పటికే నాలుగింటిని ప్రారంభించామని, మరో రెండింటిని మొదలు పెడతామని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు అన్నారు. శ్రీరాంపూర్‌లోని ఎస్‌బీఐ వద్ద ఉన్న సంతలో మేడారం బస్సును ఆదివారం ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఆర్టీసీ నిధులను దోచుకున్నారని, కాంగ్రెస్ వచ్చిన తరువాత ఆర్టీసీకి జవసత్వాలు కల్పించి లాభాలబాట పట్టించామని చెప్పారు. సంస్థ బ్రతకాలి, ప్రజలకు ఉపయోగపడాలనేది తమ పార్టీ అభిమతమన్నారు. సోనియా గాంధీ పుట్టినరోజు సందర్భంగా ప్రారంభించిన మహాలక్ష్మి పథకం చాలా మంది ఆడబిడ్డలకు ఉపయోగపడుతోందన్నారు. ఉద్యోగులకు సైతం వేతనాలు సక్రమంగా అందిస్తున్నట్లు చెప్పారు. పదేళ్లు పాలించినోళ్లు నెల రోజుల్లోనే కాంగ్రెస్ పార్టీకి భయపడ్డారని, వచ్చే ఎంపీ ఎన్నికల్లో బీజేపీతో కుమ్మక్కయ్యేందుకు ప్రయత్నిస్తున్నారని, పరోక్షంగా బీఆర్ఎస్‌ను ఉద్దేశించి ఎద్దేవా చేశారు. వారు జిమ్మిక్కులు చేసినా కాంగ్రెస్ పార్టీ అత్యధిక ఎంపీ స్థానాలు సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నస్పూర్ మున్సిపల్ చైర్మన్ సుర్మిళ్ల వేణు, వైస్ చైర్మన్ రజిత-మల్లేష్, కౌన్సిలర్లు కుమార్, మహేష్, నాయకులు రాజేష్, వెంకటేశ్ పాల్గొన్నారు.

తెలంగాణ గెలుపు పుస్తకావిష్కరణ



మాట్లాడుతున్న కవి దక్షిణామూర్తి

ఏసీసీ, ఫిబ్రవరి 18: జిల్లా సాహితి సంరక్షణ సమితి ఆధ్వర్యంలో మంచిర్యాల పట్టణంలోని సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో తెలంగాణ ఉద్యమకారుడు , కవి ముత్యబోయిన మలయశ్రీ రచించిన తెలంగాణ గెలుపు పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. సాహితి సంరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు దండనాయకుల వామన్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాగవధాని పొనకంటి దక్షిణామూర్తి పుస్తకంపై వ్యాఖ్యానం చేశారు. కార్యక్రమంలో సమితి ప్రధాన కార్యదర్శి అల్లాడి శ్రీనివాస్, కవులు సుగుణాకర్, శ్రీలక్ష్మీ, ప్రసాద్, శ్రీనివాస్, రాజేశంగౌడ్ పాల్గొన్నారు.

వైభవంగా బ్రహ్మోత్సవాలు

దండేపల్లి, ఫిబ్రవరి 18: గూడెం శ్రీ రమాసహిత సత్యనారాయణస్వామి ఆలయంలో ఆదివారం శ్రీ స్వామివారి బ్రహ్మోత్సవాలు వైభవోపేతంగా ప్రారంభమయ్యాయి. ఈవో సంక టాల శ్రీనివాస్. ఆలయ వ్యవస్థాపక కుటుంబ సభ్యులు, ఆలయ ప్రధాన అర్చకులురఘుస్వామి, సంపత్‌స్వామి, సురేష్‌స్వామి, వేదపండితులు దుద్దిళ్ళ నారయణశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు హాజరై మొక్కులు చెల్లించుకున్నారు.

విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీసేందుకే టాలెంట్ టెస్ట్



టాలెంట్ టెస్టు పేపర్లను ఆవిష్కరిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

మంచిర్యాల కలెక్టరేట్, ఫిబ్రవరి 18: విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో త్వరలో టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నామని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి అన్నారు. జిల్లా కేంద్రంలోని శ్రీచైతన్య పాఠశాలలో ఆదివారం టాలెంట్ టెస్ట్ పేపర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వారి మేధోశక్తిని పెంపొందించడానికి టాలెంట్ టెస్ట్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థుల్లో ఉన్న భయాన్ని తొలగించి ప్రతిబను వెలికి తీసేందుకు టాలెంట్ టెస్టు నిర్వహిస్తున్నామని తెలిపారు. పట్టణ, మండల స్థాయిలో ఐదుగురు టాపర్‌లను ఎంపికచేసి జిల్లా స్థాయి టెస్టు నిర్వహిస్తామని తెలిపారు. విజేతలకు ఆర్థి పారితోషికం, షీల్డ్, సర్టిఫికెట్లు అందిస్తామన్నారు. కార్యక్రమంలో చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ జోబిన్, ఇన్‌చార్జి గోవర్ధన్, పీఈటీ కుమారస్వామి, నాయకులు అభినవ్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ కుల గణన నిర్ణయం హర్షణీయం



అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు

మందమర్రిటౌన్, ఫిబ్రవరి 18: రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాల్లో బీసీ కులగణన తీర్మానం చేయడం హర్షణీయమని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఊదరి చంద్రకాంత్ గౌడ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ బీసీ కుల గణన బీసీలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తోనే బీసీ కుల గణన సాధ్యమైందన్నారు. కేంద్రం కూడా దీనికి ఆమోదం తెలిపితే బీసీ రిజర్వేష న్‌లు పెరిగే అవకాశాలుంటాయని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు శేఖర్, వేణుగోపాల్, సాగర్, ప్రభాకర్, సంపత్, వేణు, హుస్సేన్, రాజన్న, శ్రీధర్, శ్రీకాంత్, రాజు, సారంగపాణిరెడ్డి, ఐలయ్య, రాకేష్, సదయ్య, సత్యం, కనకయ్య, ఈశ్వర్ పాల్గొన్నారు.

సమ్మక్కకు ఎత్తుబంగారం



బెల్లంతో తరలివెళ్తున్న జడ్పీ చైర్‌పర్సన్ కుటుంబ సభ్యులు

మందమర్రిటౌన్, ఫిబ్రవరి 18: సమ్మక్క సారలమ్మ జాతర సమీపిస్తుండడంతో భక్తులు పెద్ద ఎత్తున ఎత్తు బంగారం సమర్పించుకుంటున్నారు. ఆదివారం జడ్పీ చైర్‌పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మిఓదెలు దంపతులు ఎత్తు బంగారం తూకం వేసుకున్నారు. సమర్పించారు. కుటుంబ సభ్యులతో కలిసి ఎత్తుబంగారం తూకం వేసుకున్నారు.

మందమర్రిరూరల్: సమ్మక్క సారలమ్మ జాతరను పురస్కరించుకుని మందమర్రి మండ లంలో ఆదివారం భక్తులు పెద్ద ఎత్తున వన దేవతలకు ఎత్తు బంగారం తూకం వేయించుకుని అమ్మవార్లకు సమర్పించారు. బెల్లం విక్రయ కేంద్రాల వద్ద రద్దీ నెలకొంది.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

చెన్నూరు, ఫిబ్రవరి 18 : చెన్నూరు మండలంలోని కిష్టంపేట గ్రామ సమీపంలోని అర్బన్‌పార్కు వద్ద ఆదివారం జరిగిన రోడ్డుప్రమాదంలో వేమనపల్లి మండలానికి చెందిన ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. చెన్నూరు సీఐ రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం.. వేమనపల్లి మండలంలోని రాజారాం గ్రామానికిచెందిన నాయిని గోవర్ధన్, సుమన్ పని నిమిత్తం బైక్‌పై మంచిర్యాలకు వెళ్లి వస్తున్న సమయంలో చెన్నూరు నుంచి మంచిర్యాల వైపుకు వెళ్తున్న లారీ అతి వేగంతో బైక్‌ను ఢీకొట్టింది. దీంతో ఇద్దరు యువకులకు తీవ్ర గాయాల య్యాయి. గాయపడ్డ వారిని 108లో చెన్నూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్య సేవల నిమిత్తం వారిని మంచిర్యాలకు తరలించారు. సంఘటన స్థలానికి పోలీసులు పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

ఒకరికి తీవ్ర గాయాలు

భీమారం, ఫిబ్రవరి 18: మండల కేంద్రంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్ర మాదంలో జక్కుల కిష్టస్వామి అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికు లు తెలిపిన వివరాల ప్రకారం.. నెన్నెల మండలంలోని చిన్నవెంకటాపూర్ గ్రామానికిచెందిన కిష్టస్వామి బైక్‌పై భీమారం వైపు వస్తుండగా వెనకాల నుంచి వచ్చిన కారు ఢీకొట్టింది. దీంతో కిష్టస్వామి రోడ్డుపై పడగా తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమనించి ఆస్పత్రికి తరలించారు.

ఘనంగా ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 18: ఆర్కే ఓసీపీపై ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఆయన కార్మికులకు చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు సంగ బుచ్చయ్య, శ్రీనివాస్, శేఖర్, శంకర్, కాంపెల్లి ప్రభాకర్, కటుకూరి శ్రీనివాస్, చంద్రయ్య, పడాల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ వ్యాధిగ్రస్తుడికి చేయూత

మందమర్రిరూరల్, ఫిబ్రవరి 18: మండలంలోని అందుగులపేట గ్రామానికి చెందిన చిప్పకుర్తి రాజనర్సు గత కొంత కాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న మేము సైతం స్వచ్ఛంద సంస్థ సభ్యులు పలువురు దాతల నుంచి డబ్బులను అందజేశారు. నారాయణ గ్రూపు ఎండీ సాహో రూ.10 వేలను అందజేశారు. వీటిని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త కొంపెల్లి రమేశ్ చేతుల మీదుగా రాజనర్సుకు అందజేశారు. కార్యక్రమంలో మేము సైతం సంస్థ అధ్య క్షుడు భూబత్తుల శ్రీనివాస్, సభ్యులు రాజు, వెంకటేష్, శ్రీధర్, కనకయ్య, మార్కండేయ, సత్యనారాయణపాల్గొన్నారు

క్యాలెండర్ విడుదల

ఏసీసీ, ఫిబ్రవరి 18: జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు హాలులో వాడ బలిజ సేవా సంఘం మంచిర్యాల కమిటీ నాయకులు ఆదివారం క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోడెంకి చందువాడ బలిజ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని, ఆర్థిక ప్రయోజనాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మల్లయ్య, రాజన్న, రాజేష్, దశరథం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలి

దండేపల్లి, ఫిబ్రవరి 18: విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శోభ అన్నారు. దండేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవాన్ని ఆదివారం విద్యార్థులునిర్వ హించారు. కార్యక్రమంలో అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 18: శ్రీరాంపూర్‌లోని ఆర్కే 6 ఏరియాకు చెందిన ఆటో డ్రైవర్ సదానందం ఇటీవల గుండెపోటుతో చనిపోయాడు. బాధిత కుటుంబానికి కొత్త రోడ్డుకు చెందిన బాలాజీ టెంట్ హౌజ్ నిర్వాహకుడు కుమారస్వామి రూ. 10 వేలను ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో ఎస్సై సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలి

● ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు



నిరసన తెలియజేస్తున్న నాయకులు

ఏసీసీ, ఫిబ్రవరి 18: కేంద్రంలోని మోదీ ప్రభుత్వం రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను వీడనాడాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు అన్నారు. జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తాలో ఆదివారం అంబేద్కర్‌విగ్రహం ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. కేంద్రం నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, రైతులకు మద్దతు ధర కల్పించాలని కోరారు. విద్యుత్ చట్ట సవరణ రద్దుచేయాలని ,ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. కార్మిక, రైతుకూలీ, వ్యవసాయ సంఘాల పోరాటానికి తమ సంఘం మద్దతు ఇస్తుందన్నారు. కేంద్రప్రభుత్వ పథకాల్లోపనిచేస్తున్న ఉద్యోగులకు కనీస వేతనాలు లేవని, ఉద్యోగ భద్రత లేదని చెప్పారు. కనీస వేతనాలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కంట్రీబ్యూటరీ పెన్ష న్ స్కీంనురద్దుచేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గుర్రాల రాజవేణు, ఆసంపల్లి రమేశ్, మోతె జయకృష్ణ, ఆగాచారి, జాకీర్ హుస్సేన్ పాల్గొన్నారు

పెండింగ్ స్కాలర్‌షిప్ విడుదల చేయాలి

- పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీకాంత్

మంచిర్యాల కలెక్టరేట్, ఫిబ్రవరి 18: పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజురీయింబర్స్‌మెంట్‌లను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ అన్నారు. జిల్లా కేంద్రంలోని మార్క్స్ భవన్‌లో నిర్వహించిన ఆదివారం సమావేశంలో ఆయన మాట్లాడా రు. మూడేళ్లుగా రూ. 500 కోట్ల స్కాలర్‌షిప్, ఫీజురీయింబర్స్‌మెంట్ పెండింగ్‌లో ఉందన్నారు. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే వీటిని విడుదల చేయాలన్నారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు కృషి చేయాలన్నారు. నూతన జాతీయ విద్యావిధానాన్ని రద్దు చేయాలని, మెస్ చార్జీలు పెంచాలని, అనమతి లేని పాఠశాలల గుర్తింపును రద్దుచేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు చరణ్, రాజ్‌కుమార్, రాహుల్, సిద్దార్థ, దీపిక, రాహుల్, తిరుపతి, శంకర్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత



పోలీసులు స్వాధీనం చేసుకున్న మద్యం

కన్నెపల్లి, ఫిబ్రవరి 18: మండలంలోని ఎల్లారం పోచమ్మఆలయం వద్ద అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని ఆదివారం పట్టుకున్నట్లు కన్నెపల్లి హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణ్ తెలిపారు. అక్రమంగా మద్యం తరలిస్తున్నారనే సమాచారం మేరకు ఎలారం పోచమ్మ దేవాలయం వద్ద నిఘా పెట్టామని చెప్పారు. అనుమానస్పదంగా వ్యాన్ కనిపించగా అందులో తనిఖీ చేయగామద్యం కాటన్‌లు ఉన్నాయని తెలిపారు. కాట న్‌లో మద్యం సీసాలు ఉన్నట్లు తెలిపారు. మద్యాన్ని సీజ్‌చేసి రాపెల్లి అనిల్‌కుమార్, నాగపురి రమేశ్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదుచేసినట్లు తెలిపారు. పట్టుకున్న మద్యం విలువ రూ. 1,27,560 ఉంటుందని తెలిపారు.

బీఆర్ఎస్ యూత్ పట్టణ అధ్యక్షుడిపై కేసు

చెన్నూరు, ఫిబ్రవరి 18: సోషల్ మీడియాలో ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ యూత్ పట్టణ అధ్యక్షుడు తుంగపిండి రాజేష్‌పై ఆదివారం కేసు నమోదు చేసినట్లు సీఐ రవీందర్ తెలిపారు. రాజేష్ ముఖ్యమంత్రి, ప్రభుత్వంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ రెచ్చగొట్టే విధంగా ఫేస్‌బుక్‌లో పోస్టు పెట్టినందుకు అతడిని అదుపులోకి తీసుకుని సెక్షన్ 504, 506(2) సెక్షన్ కింద కేసు నమోదుచేసినట్లు తెలిపారు. సోషల్ మీడియాలో ఎవరైనా అనుచిత వ్యాఖ్యలు, కించపరిచే విధంగా పోస్టులు పెడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మున్సిపల్ కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలి

నస్పూర్, ఫిబ్రవరి 18: నిబంధనలు పట్టించుకోకుండా బదిలీపై వెళుతూ ఇళ్లకు అనుమతులు జారీ చేసి అక్రమాలకు పాల్పడిన నస్పూర్ మున్సిపాలిటీ కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలని బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) పెద్దపల్లి పార్లమెంట్ ఇన్‌చార్జి కాదాసి రవీందర్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మెడికల్ లీవ్‌లో ఉండి బదిలీ ఉత్తర్వులు వెలుబడినం దున రాత్రికిరాత్రే కాసుల కక్కుర్తితో ఇళ్లకు అనుమతులు ఇచ్చారని తెలిపారు. గతంలో ఇచ్చిన ఇళ్ల అనుమతులు, ఇంటి నంబర్ల కేటాయింపులు, మున్సిపాలిటీలో జనరల్ ఫండ్ నిధుల ఖర్చులపై కూడా విచారణ జరుపాలని కోరారు.ప్రస్తుతం గట్టు చప్పుడు కాకుండా ఇచ్చిన ఇళ్ల అనుమతులపై కలెక్టర్ విచారణ జరిపి కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

భీమారం ఎస్సైగా రాములు

భీమారం, ఫిబ్రవరి 18: భీమారం ఎస్సైగా రాములు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. కమాన్‌పూర్‌నుంచి బదిలీపై భీమారంకువచ్చారు. ఇక్కడ పనిచేసిన ఎస్సై రాజవర్ధన్ మంచిర్యాలకు బదిలీ అయ్యారు.

విద్యార్థులు ఒత్తిడికి లోను కావద్దు

బెల్లంపల్లి, ఫిబ్రవరి 18: విద్యార్థులు పరీక్షలంటే భయపడవద్దని, ఒత్తిడికి లోను కావద్దని సైకాలజిస్టు అర్జున్ మద్దివేణి అన్నారు. ఆదివారం బెల్లంపల్లిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీలో పదో తర గతి, ఇంటర్ విద్యార్థులకు పరీక్షల సన్నద్ధతపై ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు ఎక్కువ ఉత్సా హంగా ఉన్న సమయంలో కష్టం అనిపించే సబ్జెక్టులను చదవాలని సూచించారు. ప్రతి సబ్జెక్టుపై సరైన దృక్పథంతో పరీక్షకు సన్నద్ధం కావాలన్నారు. పౌష్టికాహారం తీసుకోవడమే కాకుండా తగినంత నిద్ర పోతే ఒత్తిడికి గురి కాకుండా ఉంటారన్నారు. అనంతరం ప్రపంచంలో విజయాలు సాధించిన వ్యక్తుల గురించి వీడియోల ద్వారా వివ రించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఐనాల సైదులు, వైస్ ప్రిన్సిపాల్ రాజ్‌కుమా ర్, ఉపాధ్యాయులు ప్రమోద్‌కుమార్, దత్తప్రసాద్, వావన్, రమేశ్, రాకేష్, రవీందర్‌వర్మ తదితరులు పాల్గొన్నారు.

ఒలింపిక్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా కమిటీ



ఎన్నికైన కమిటీ సభ్యులు

మంచిర్యాల కలెక్టరేట్, ఫిబ్రవరి 18: మంచిర్యాల జిల్లాకేంద్రంలోని జడ్పీ బాలుర పాఠశాలలో ఆదివారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేసన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లారెడ్డి ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వహించారు. చీఫ్ పాట్రన్‌గా వేణుగోపాలచారి, చైర్మన్‌గా పార్థసారధి ఎన్నికయ్యారు. అధ్యక్షుడిగా గోవర్ధన్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నారాయణరెడ్డి, జనరల్ సెక్రటరీగా రఘునాథ్‌రెడ్డి, ట్రెజరర్‌గా కన పర్తి రమేశ్, ఉపాధ్యక్షులు రాంచందర్, శ్రీధర్‌రెడ్డి, సాంబమూర్తి, చంద్రమోహన్ గౌడ్, శ్రీనివాస్, చంద్రయ్య ఎన్నికయ్యారు. జాయింట్ సెక్రటరీలుగా సుధాకర్, ఫ్రాన్సిస్, రమేష్, వేఖర్,పాండునాయక్, శ్రీనివాసరాజు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా శ్రీనివాస్ రెడ్డి, మారయ్య, శరత్‌బాబు, శ్రీనివాస్‌గౌడ్, దేవేందర్, హరిచరణ్, భూమన్న, మహేందర్‌సింగ్, చీఫ్‌అడ్వైజర్‌లుగా సుదర్శన్‌గౌడ్, అడ్వైజర్లుగా బాబు రావు, పరిమళ, లీగల్ అడ్వైజర్లుగా రమేష్, శ్రీనివాస్, నజీర్‌ను ఎన్నుకున్నారు. పరిశీలకుడిగా రాజేష్, ఎన్నికల అధికారిగా శ్రీనివాస్ వ్యవహరించారు.